# 18 సూర్య

www.suryaa.com

వ వసంతంలోకి ...

## రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

ఆదివారం 25 ఆగస్టు 2024 పేజీలు : 11


## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

–గోపిక వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారులు





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగష్టు 24)ః చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రగ్యత స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా విద్యార్థులు, చిన్నారులు కృష్ణుని, గోపికమ్మల వేషధారణలో అలరించారు. మిగతా 2లో

# కళ్యాణ లక్ష్మితో ప్రతి ఆడబిడ్డకు ఆనందం

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఆగష్టు 24)ః కళ్యాణ లక్ష్మి పథకంతో ప్రతి ఒక్క ఆడబిడ్డలకు ఆనందదాయకమని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారంమోమిన్ పేట మండల కేంద్రంలో రైతు వేదికలోకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను 31మందిలబ్ధిదారులకు పంపిణీ చేశారు. అదేవిధంగా18 లక్షల 59, వేలు సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం31.3596 రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అదేవిధంగా18. 59, వేలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకంలో 1.116పంపిణీ చేస్తుండగా అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన పథకం తో పాటు తులం బంగారం అదనంగా అందజేస్తామని ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతూ ముందుకు వెళ్తున్నామన్నారు. ఆగస్టు 15 న రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఒక కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. రెండు లక్షల రుణమున్న లబ్ధిదారులు మిత్తి చెల్లిస్తే రుణమాఫీ కావడం ఖాయం అన్నారు అతి త్వరలో రైతు భరోసా అందజేస్తామని తెలిపారు. మరుక్షణమే మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం గృహలక్ష్మి 500 కి వంటగ్యాస్ 10 లక్షల రూపాయల మేర ఆరోగ్యశ్రీ పథకాన్ని త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలు ఇంటి నిర్మాణానికి అందజేస్తామన్నారుపేదలకు అమలుపరుస్తున్నామన్నారు. వికారాబాద్ నియోజకవర్గంలోని చెరువులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఇన్చార్జ్ ఎంపీడీవో యాదగిరి, ఆర్ఐ గోవర్ధన్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్ ,జిల్లా నాయకులు నరత్తం రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మహేందర్ రెడ్డి, విట్టల్, కోఆప్షన్ సభ్యులు బొగ్గద్, సుభాష్ గౌడ్, మహంత్ స్వామి, వేమారెడ్డి, సురేష్, సురేందర్, మణెయ్య యాదవ్, రఘురాం రెడ్డి, బాబు, మహేందర్ చారి, మన్మోహన్ గౌడ్, మల్లారెడ్డి, జనార్ధన్ రెడ్డి చంద్రన్నతదితరులు పాల్గొన్నారు.

**సూర్య ఎఫెక్ట్...**

మంగళవారం నాటికి పాఠశాలలో

## పనులు పూర్తి చేయండి

ఎంపీడీవో యాదయ్య

▶▶ క్యాద్గీరా ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపిడిఓ యాదయ్య



బషీరాబాద్,మేజర్‌న్యూస్ (ఆగస్టు 24):
అమ్మ ఆదర్శ పాఠశాలలో పరిష్కారం కానీ సమస్యలు అనే శీర్షికన శనివారం నేటి దిన ప్రతిక "సూర్య"లో ప్రచురితమైన వార్తకు బషీరాబాద్ ఎంపీడీవో యాదయ్య స్పంధించారు.శనివారం ఆయన మండల పరిధిలోని క్యాద్గిరా ప్రాథమిక పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనులు పరిశీలించారు. మిగతా 3లో



# నియోజకవర్గం అభివృద్దే ప్రధాన ధ్యేయం

– రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని అన్ని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్పష్టం చేశారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.9.13 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్పోరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్, దర్గా, అభ్యుదయనగర్, పీఎన్టీ కాలనీ, ద్వారకానగర్, మల్లీకార్జున కాలనీ, చండికనగర్ కాలనీలలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణం, యూజీడీ, సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంబించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి సమస్యలతో పాటు ఇతర సమస్యలపైనా దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. అన్ని పనులను దశలవారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కమిషనర్ శరత్‌చంద్ర, మున్సిపల్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పేదలకు వరం

– షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ – లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24) : ఆరోగ్య శ్రీ నిరుపేదలకు వరమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఫరూఖ్‌నగర్, నందిగామ, చౌదరిగూడ, కేశంపేట, కొందుర్గు మండలాలతో పాటు పట్టణంలోని 48 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అంధజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయాన్ని అంధజేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలోని 48 మందికి రూ.17లక్షల 5వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారింద ని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ.10లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందని, ప్రజలు గమనించి ఆరోగ్య శ్రీ పథకాన్ని సద్వినియోగం చేసు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, హాజిపల్లి మాజీ ఉప సర్పంచ్ సింగారం సుదర్శన్, రాజు, పురుషోత్తం రెడ్డి, జితేందర్ రెడ్డి, బాల్‌రాజ్ గౌడ్, గోవర్ధన్, కుమార్ పాల్గొన్నారు.



# తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

### రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి.



తుర్కయంజాలు, మేజర్ న్యూస్,(ఆగస్టు 24) :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో మౌళిక వసతుల కల్పన కు కృషి చేస్తున్నామని రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి పేర్కొన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని ఎ.బి.ఆర్ కన్వెన్షన్ హాల్ లో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంను చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు కార్పొరేషన్ అభివృద్ధి చైర్మన్ మల్ రెడ్డి రాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాం రెడ్డి మాట్లాడుతూ ప్రతి కాలనీలో సి.సి రోడ్లు, యు.జి.డి 100 శాతం పూర్తి చేస్తామన్నారు.మరో 4 నెలల వ్యవధిలో మున్సిపాలిటీ రూపు రేఖలు మారుమన్నాయని, మౌళిక వసతుల కల్పనకు,మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. టి యు ఎఫ్ ఐ డి సి, హెచ్ ఎం డి ఏ, మున్సిపాలిటీ సాధారణ నిధుల నుండి 176 కోట్ల 46 లక్షల రూపాయలను అభివృద్ధి పనులకు ఆమోదం తెలపినట్లు తెలిపారు. ఈ నిధులతో మున్సిపాలిటీ ఎంతోగానో



అభివృద్ధి చెందుతుందన్నారు. పార్టీలకు అతీతంగా, అన్నీ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ అర్బన్స్ ఫైనాన్స్ , ఇన్ ఫ్రా స్ట్రాక్చర్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి హాజరై మున్సిపాలిటీ అభివృద్ధికి మల్ రెడ్డి రాంరెడ్డి అభ్యర్ధన మేరకు 25 కోట్ల విధులను టి యు ఎఫ్ ఐ డి నుండి కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. నీటి సమస్యలు తీర్చడానికి కావలసిన చర్యలు, వినాయక నిమజ్జనానికి కావలసిన ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, వీధి కుక్కల నియంత్రణ పై చర్చించారు.కౌన్సిల్ సమావేశం ప్రారంభానికి ముందస్తుగా తొర్రూర్ మాజీ సర్పంచ్ మేకం అంజయ్య కి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కాన్సిలర్లు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గురు నాయుడు, హెచ్ ఎం డబ్ల్యూ ఎస్.డి. ఐ.జి.ఎం మనీల్, నీటి పారుదల శాఖ ఏ.ఈ తస్పిన్ రాజా, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ ఏ.ఈ రాములు, ఆర్.ఎస్.బి. ఎ. ఈ వినోద్ కుమార్,మున్సిపల్ డి.ఈ వత్యనారాయణ, ఏ.ఈ బిక్షపతి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్ఓ. శ్రీనివాసులు,సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేసిన మీర్‌పేట్ బిజెపి కార్పొరేటర్లు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 24): మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువులలో ఎఫ్ టి ఎల్ ఉన్న పర్మిషన్ లేకుండా ఇల్లు నిర్మిస్తున్న వాటిపై హైడ్రా కమిషనర్ కు బిజెపి కార్పొరేటర్లు వినతి పత్రాన్ని సమర్పించారు.మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బాలాపూర్ మండలం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్నటువంటి వివిధ ఏరియాలలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించుకున్నటువంటి ఇండ్లపై పర్మిషన్ లేకుండా నిర్మిస్తున్న వాటిపై హైడ్రా కమిషనర్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని కార్పొరేటర్లు ఇంద్రావతి రవి నాయక్, ముత్తంగి కరుణానిధి నీలా రవి నాయక్, మొక్క నందకుమార్, చవ్వా మన్నెమ్మ, అరుణ ప్రభాకర్ రెడ్డి, శ్రావణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించుకున్నటువంటి ఇండ్ల పైన అనుమతి లేకుండా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ల పైన ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నటువంటి వాటిపైన మీర్పేట్ కార్పొరేషన్ లోని మూడు చెరువుల దగ్గర ఏదైతే ఎఫ్ టి ఎల్లో నిర్మించుకున్నటువంటి వాటిపై నాళాలు కబ్జాలు చేసి ఇల్లు నిర్మించుకున్నటువంటి వాటిపై షాపింగ్ కాంప్లెక్స్ ల పైన వివిధ అక్రమాల పైన హైడ్రా కమిషనర్ ఆఫ్ తెలంగాణ కమిషనర్ ఏ వి రంగనాథ్ కి ఫిర్యాదు వివరించడం జరిగిందన్నారు. ఇందుకుగాను కమిషనర్ వెంటనే స్పందించి అట్టి ఏరియాని పర్యవేక్షించి తక్షణమే వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కార్పొరేటర్లు కు తెలిపారు.

# బోనాల ఉత్సవాన్ని ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలి

★కడ్తాల్ పోచమ్మ దేవత బోనాల ఉత్సవానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రూ.10వేల విరాళం, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.30వేల విరాళం

★ఆలయకమిటికి విరాళం అందజేసిన ట్రస్ట్‌ల చైర్మన్లు జర్పుల దశరథ్‌నాయక్, గంప వెంకటేష్‌లు

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల ఉత్సవాన్ని ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి సభ్యులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్ కోరారు.అమ్మవారి అనుగ్రహంతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించనున్న పోచమ్మ బోనాలను పురస్కరించుకొని జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మాజీ జడ్‌పిటిసి 10వేల రూపాయల విరాళం శనివారం ఉత్సవ కమిటి, ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ బోనాల ఉత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ నిర్వాహకులు పూర్తి ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రజలంతా కులమతాలకు అతీతంగా బోనాల పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఈ సందర్భంగా జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ , మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ కోరారు. అదేవిధంగా సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ తన తండ్రిపేరిట ఏర్పాటుచేసిన గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 30వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.



ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సత్యంయాదవ్, చేగూరి రాములు, మాలే మల్లేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణానాయక్, టిక్‌లాల్ నాయక్, మహేష్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**మొదటిపేజీ తరువాయి...** వర్ణిత్, సున్నపు చరిత వేసిన కృష్ణుని, గోపిక వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీనిత్య మాట్లాడుతూ....ప్రస్తుతం పాశ్చాత్య పోకడలతో భారత సంస్కృతికి విఘాతం కలుగుతందన్నారు. శ్రీకృష్ణజన్మాష్టమిలాంటి ఆధ్యాత్మిక వేడుకలు భక్తిభావాన్ని పెంచి భావితరాలకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నతనం నుండే సంస్రృకతి, సంప్రదాయాలు, పురాణాలు చెప్పడం ద్వారా సృజనాత్మకత పెరిగి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. చిన్ని కృష్ణల సందడి, గోపికల కోలాటాలతో పాఠశాల ప్రాంగణం మర్మోగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు వెల్లువ

- ఏబిసిడి వర్గీకరణ పై అలుపెరుగని పోరాటం
- సుప్రీం కోర్ట్ తీర్పుతో మాదిగల కళ్లల్లో ఆనంద భాష్పాలు
- ఆయనకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 24): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఏబిసిడి వర్గీకరణ పై సుమారు 30 సంవత్సరాల నుండి అలుపు ఎరుగని పోరాటం చేసి, మాదిగలకు ఏబిసిడి వర్గీకరణ సాధించే దిశగా అడుగులు వేసిన నాయకునికి హైదరాబాద్ ఆయన నివాసములో పుష్పగుచ్ఛంతో విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య, మాజీ సర్పంచ్ బండి మీది కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు జుట్టు సతీష్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏబిసిడి వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు రావడంతో మాదిగల కళ్ళల్లో ఆనంద భాష్పాలు, ఉద్యమంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఎమ్మార్పీఎస్ నాయకుల పైన ఎన్ని కేసులు పెట్టిన, లాంటిదెబ్బలకు కార్యకర్తలు ఓర్చుకొని ఏబిసిడి వర్గీకరణ సాధించడం చారిత్రాత్మక విజయం. ప్రజా సమస్యల పైన ఇప్పటికప్పుడు ఎమ్మార్పీఎస్ స్పం దించడం రాజకీయంగా ఎదుర్కోవటం సమాజానికి గొప్ప సందేశం ఇచ్చారు.

## చింతపట్లలో గొర్రెలను దొంగిలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**- పోలీసులకు ఫిర్యాదు - కేసు నమోదు చేసుకున్న యాచారం పోలీసులు**



యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 24 ): మండల పరిధిలో చింతపట్ల గ్రామానికి చెందిన ఎమ్మే బీరప్ప బావి దగ్గర గొర్రెల మందలో ఈనెల 21 తేదీన బుధవారం రాత్రి 8:30 కు 70 లక్షలు విలువైన 2 మేకపోతులు, 2 గొర్రె పోడెలు, గుర్తు తెలియని వ్యక్తులు కార్ లో ఎక్కించుకొని సీసీ కెమెరాలో దొంగిలించినట్లు ఆనవాళ్లు కనిపించాయి. అదే రోజు వెంటనే గొర్ల కాపరి యాచారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికీ గొర్రెలు ఆచూకీ దొరకకపోవడంతో గొర్ల కాపరి విలేఖరితో తెలిపారు. గొర్రెల దొంగతనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గొర్ల కాపరిని ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రాధా,కృష్ణుల వేషధారణలో నారాయణ విద్యార్థులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):జల్ పల్లి నారాయణ విద్యా సంస్థలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.జల్ పల్లి నారాయణ విద్యాలయలోని చిన్నారులు రాధ,కృష్ణుల అలంకరణతో ఆకట్టుకున్నారు.కృష్ణుడి,రాధా వేషధారణలో చేసిన నృత్యాలు అందరిని అలరించాయి.అనంతరం చిన్నారులచే ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థులకు శ్రీకృష్ణుడి జీవిత చరిత్రను వివరించారు. శ్రీకృష్ణుడు తల్లి ప్రేమకు, ఆప్యాయతకు ప్రతిబింబం అన్నారు.కృష్ణుడి జీవిత గాధ ధర్మానికి మార్గదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రవికుమార్, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, ఆర్అండ్ డి శివరంజని,మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్స్ మనోహర్, వాణి, స్వప్న, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# మంగళవారం నాటికి పాఠశాలలో పనులు పూర్తి చేయండి.


సూర్య
24 Aug 2024 - Page 9
అమ్మ ఆదర్శ పాఠశాలలు పరిష్కారం కానీ సమస్యలు

సూర్యలో ప్రచురితమైన కథనం.

తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యానం భోజనం భవనం పనులు నిలిచిపోవడంతో రోజులు గడుస్తున్న పనులు ఇంకా పూర్తి కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మేస్త్రీలు రోజువారీగా రాక పోవడంతో పనులకు ఆలస్యం జరిగినట్లు ప్రధానోపాధ్యాయులు పండప్ప తెలిపారు. పనులు అసంపూర్తిగా ఉండటంతో ఎంపీడీవో యాదయ్య అసంతృప్తి చెందారు. మంగళవారం నాటికి పనులు పూర్తి చేసి ఎంబి రికార్డులు చేసుకుంటేనే డబ్బులు వస్తాయని అన్నారు. లేనిపక్షంలో 99000 రికవరీ చేయడం జరుగుతుందని, సమస్యలుగా మారిన పనులను పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మండల సూపరిండెంట్ విజయ కుమారి, సీనియర్ అసిస్టెంట్ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి శృతి, ఎస్ఎంసి చైర్మన్ నీలమ్మ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గనిలో కేబుల్ వైర్ మోటార్ దొంగల అరెస్టు

● రిమాండ్‌కు తరలింపు ● ఎస్ఐ విఠల్ రెడ్డి వెల్లడి



పట్టుబడ్డ దొంగలు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 24): కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గనిలో కేబుల్ వైర్, మోటర్ దొంగిలించి సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఓగిపూర్ గ్రామ చివర్లలో తుపాకుల బసప్ప అనే యజమాని గనిలో మల్కాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కేబుల్ వైరు మోటర్ దొంగిలించి ఇతరులకు అమ్మడంతో తుపాకుల బసప్ప పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టగా నిందితులను శనివారం విచారించారు. కరణ్ కోట్ గ్రామ పరిధిలో బండల గనులలో కేబుల్ వైర్లు దొంగ తనం జరిగినాయి అని కరణ్ కోట్ గ్రామానికి చెందిన తుపాకుల బసప్ప కరణ్ కోట్ గ్రామానికి చెందిన మేస్త్రి దుర్గాప్ప తన గనిలో వన్ హెచ్ పి మోటర్లు దొంగతనం జరిగినాయని దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది ఈ రెండు కేసులలో విచారణ జరిపి మల్కాపూర్ గ్రామానికి చెందిన జగ్గప్ప, రాములు అనే వ్యక్తులను అనుమానంతో పట్టుకొని వచ్చి విచారించగా అట్టి రెండు దొంగత నాలు మేమే దొంగతనం చేసిన మని ఒప్పుకున్నందున వారి నుండి కేబుల్ వైరు స్వాధీన పరచుకోనైనది. వన్ హెచ్పి మోటర్లను కర్ణాటకలో గుర్తుతెలియని వ్యక్తులకు అమ్మగా వచ్చిన డబ్బులు జల్సాలు చేసినామని నేరం ఒప్పుకున్నారు పార్టీ వ్యక్తులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. దొంగిలించిన వ్యక్తులు వారి యొక్క బైకును వదిలి వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఆ బైకు ద్వారా సమాచారం తెలుసుకొని అట్టి వ్యక్తులను పట్టుకున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణకు చర్యలు శూన్యం


● జిల్లా కలెక్టరే.. నియంత్రణ పై దృష్టి సారించాలి
● వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లాలంటే భయమేస్తుంది
● ఇక మేము పాడి పరిశ్రమ బంధు చేసుకోవాల్సిందేనా...!
● కీసర గ్రామ రైతుల ఆవేదన



వీధి కుక్కల దాడితో మృతి చెందిన లేత దూడలు

కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,24): కీసర మండల కేంద్రంలో వీధి కుక్కల స్వైర విహారం భయ భ్రాంతులకు గురి చేస్తోంది రైతులను,పాడి పరిశ్రమ బంధు చేసుకోవలసిందేనా అని రైతులు అధికారులను నిలదీస్తున్నారు..

వివరాల్లోకి వెళితే కీసర గ్రామ పంచాయతీ పరిధిలో కుంటోళ్ల మల్లారెడ్డి అనే రైతు వ్యవసాయం చేస్తూ,తన పొలం వద్ద పాడి గేదేలతో పాల పరిశ్రమ నిర్వహిస్తున్నాడు.శనివారం ఉదయం తెల్లవారు జామున తన బావి వద్ద 2 (రెండు) పాడి గేదెల పక్షంలోపు వయస్సున్న దూడలను వీధి కుక్కలు నిర్దాక్షిణంగా లేత దూడల పొట్టలు చీల్చి, పేగులు బయటకు తీసి లేగ దూడలను చంపి వేశాయని రైతు మల్లారెడ్డి వాపోయారు.పట్టు మని పది రోజుల



బాధిత రైతు కుంటోళ్ల మల్లారెడ్డి

క్రితం సుమారు మూడు లక్షల రూపాయలు పోసి రెండు పచ్చి పాడి గేదెలని కొనుక్కొని తెచుకున్నామని,అవి దూడ పిల్లలు లేక పోతే త్వరగా పాలు ఇవ్వకుండా ఎండిపోతాయని మాకు ఆర్థికంగా ఎంత నష్టం వాటిల్లుతుందోనని రోదిస్తూ వాపోయారు. ఈ కుక్కల బెడదను ఎన్ని సార్ల కీసర గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.ఇదేం పాలన..ఇదేం పద్ధతి రైతులంటే ఈ ప్రభుత్వం చులకన చూస్తుందని దుయ్యబట్టారు. రైతు అనే వాడు పని చేస్తేనే తెల్లారేసరికి ఇంటికి రెండు మెతుకులు,త్రాగడానికి పాలు తదితర దినుసులు వస్తాయని పేర్కొన్నారు. చదువుకున్న అధికారులకు తెలియదా..! ఈ మాత్రం ఇంకిత జ్ఞానం వారికి లేదా అని అన్నారు. మొన్నటికి మొన్న గత శనివారం మా ప్రక్క బావి వద్ద ఆగస్టు 17న, కందాడి రాంగోపాల్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన మేకల ఫార్మ్ లో ఇలాగే వీధి కుక్కలు చొరబడి మిట్ట మధ్యాహ్నం 4 మేకలను కొరికి చంపినవి, సరిగ్గా వారం తిరగక ముందే మళ్ళీ 2 లేగా లేత దూడలను కడుపు చీల్చి పేగులు తీసి చంపినవి,ఇంకా ఎంత మంది రైతుల వ్యవసాయ క్షేత్రాల వద్ద ఇలాంటి ఘోరాలు జరగాలని అధికారులు చూస్తున్నారని రైతులు నిలదీస్తున్నారు. మనుషులకైనా ఇంతేనా ఇక నైనా రైతులను వీధి కుక్కల బారినుండి కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కీసర గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ ని కోరుచున్నారు.మరి కలెక్టర్ తగిన చర్యలు కొరకు ఆదేశాలు జారీ చేస్తారో..! లేక చూసి చూడనట్లు వ్యవహరిస్తారో..!వేచి చూడాలి మరి..

# వివాహిత అదృశ్యం



.జెట్బూరి లక్ష్మమ్మ( ఫైల్ ఫోటో)

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ః ఇంటి నుండి బయటకు వెళ్ళిన వివాహిత అదృశ్యమైన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన జెట్బూరి లక్ష్మమ్మ(42) ఈ నెల 19వ తేది సోమవారం ఇంటి నుండి బయటకు వెళ్ళింది. మద్యహ్నాం భర్త వెంకటయ్య వచ్చిచూడగా కనిపించకపోవడంతో బంధువుల దగ్గరకు వెళ్ళి ఉండవచ్చని భావించారు. అయితే శనివారం వరకు బంధువుల దగ్గర, తెలిసిన వారందరి దగ్గర ఆచూకీకై వెతకగా ఎక్కడ కూడ ఆమే ఆచూకీ లభ్యంకాకపోవడంతో శనివారం పోలిసులకు పిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపారు.

# 30 లక్షల విలువ గల మున్సిపల్ స్థలం కబ్జా..!

● గాంధీ కాలనీలో మున్సిపల్ స్థలంలో పర్మినెంట్ షెడ్డు నిర్మాణం ● కొందరి నాయకులపై మండిపడుతున్న కాలనీ వాసులు



అక్రమంగా నిర్మిస్తున్న పర్మినెంట్ షెడ్డు నిర్మాణం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు గాంధీ కాలనీలో ఉన్న 30 లక్షల విలువ గల మున్సిపల్ స్థలం పై స్థానిక నాయకుల కన్ను పడింది. దీంతో కాలనీలోని కొందరు నాయకులు ఏకమై ఆ స్థలంలో పర్మినెంట్ షెడ్డు నిర్మాణం చేస్తున్నట్లు అదే కాలనీకి చెందిన పలువురు మండిపడుతున్నారు. మున్సిపల్ యాక్టు 2019 ప్రకారం మున్సిపల్ స్థలాలలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేయడానికి వీలు లేదు. ఒక వేళ చేస్తే అది ప్రజా అవసరాల కోసం కౌన్సిల్‌లో ఆమోదం పొంది ఉండాలి. కాని ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా స్థానికుల అభిప్రయా సేకరణ లేకుండా కొంత మంది లీడర్లు ఏకమై ఈ అక్రమానికి పూనుకున్నట్లు పలువురు తెలుపుతున్నారు. అయితే ఆ స్థలంపై 28వార్డు ప్రజల అందరి హక్కు ఉంటుందని అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేసినా అంధరి అభిప్రాయం మేరకు చేయాల్సి ఉంటుంది. కాని ఇక్కడ దీనికి వ్యతిరేకంగా జరుగుతుందని మండిపడుతున్నారు. ఆ స్థలం విలువ దాదాపు రూ.30 లక్షలు ఉంటుందని ఈ అక్రమ నిర్మాణం వెనక ఉన్నది ఆ వార్డు కు చెందిన ముఖ్య నాయకుని పాత్ర ఉందని కాలనీ వాసులు తెలుపుతున్నారు. మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు. అయితే ఈ అక్రమ షెడ్డు నిర్మాణం దేని గురించి చేపడుతున్నారో తెలియాల్సి ఉంది.

# పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24): బొంరాస్‌పేట్ మండలంలోని నాందంపూర్, దుద్యాల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తెలంగాణ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ సహకారంతో శనివారం బ్యాగులు, పెన్నులు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.టీవీవీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థుల విద్యాభ్యాసం కోసం స్వచ్ఛంద సంస్థలు సహాయ, సహకారాలు అందించడం అభినందనీయం అన్నారు. త్వరలోనే కొడంగల్ నియోజకవర్గంలోని పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు డిజిటల్ క్లాసు రూమ్ సైన్స్ ల్యాబ్, ప్యూరి ఫయింగ్ వాటర్ ప్లాంట్, స్పోర్ట్స్ కిట్‌లు అందిస్తామని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ వెంకట్రాములుగౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లికార్జున్, మల్‌రెడ్డి, ఎంఈవో రాంరెడ్డి, టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, జిల్లా కోషాధికారి గౌరారం గోపాల్, దుద్యాల హెచ్‌ఎం రామారావు, మల్లయ్య, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# మాడ్గుల మండల పేదలకు అందని ద్రాక్షలా.. కళ్యాణలక్ష్మి పథకం

**కళ్యాణలక్ష్మికి 11 నెలల కిందట దరకాస్తు చేసుకున్నా..నేటికి ముందుకు సాగని ఫైల్**

**తమ కుటుంబానికి కళ్యాణలక్ష్మి అందించి ఆదుకోవాలంటూ బాధిత కుటుంబీకుల వేడుకోలు**



బాధిత కుటుంబీకులు తమ దరకాస్తుపై ఆన్‌లైన్‌లో తీసుకున్న స్టేటస్

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): దేవుడు కరుణించినా.. పూజారీ కనికరించలేదన్నట్లుగా పాలక ప్రభుత్వాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళీలకు ఆర్థికతోడ్పాటునందిస్తున్నప్పటికి మాడ్గుల మండల రెవెన్యూ యంత్రాంగం మాత్రం కళ్యాణలక్ష్మి పథకానికి చేసుకున్న దరకాస్తులను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. మాడ్గుల మండల కేంద్రంలోని నిరుపేద నాయీబ్రాహ్మణ (బిసి–ఎ) కుటుంబానికి చెందిన కామోజు వెంకటయ్య,లక్ష్మమ్మ దంపతుల కుమార్తె కామోజు పూజిత వివాహం గత యేడాది ఆగస్టు 30న హైద్రాబాద్ వనస్థలిపురంకు చెందిన ఎ. శశికుమార్‌తో మండల కేంద్రం సమీపంలోని వై.కె.ఎస్ ఫంక్షన్‌హాల్లో నిర్వహించారు. నిరుపేద కుటుంబానికి చెందిన తమకు ప్రభుత్వం అందించే కళ్యాణలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని మీసేవాలో ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలు పొందుపర్చి గత 11నెలల కిందట మండల తహీసీల్దార్ కార్యాలయంలో దరకాస్తు అందజేయడం జరిగిందని బాధిత కుటుంబీకులు వెల్లడించారు. కాగా తమ దరకాస్తు ప్రగతిని 11నెలల అనంతరం కూడ ఆన్‌లైన్‌లో స్టేటస్ చూస్తే " పెండింగ్ ఫర్ ఎంఆర్‌ఓ వెరిఫికేషన్ " అని చూపుతున్నదని. తమ దరకాస్తుపై మండల గిర్ధవరు వచ్చి వెరిఫికేషన్, పంచుల సంతకాలు పూర్తిచేసి నెలలు గడుస్తున్నా నేటికి ఎలాంటి పురోగతి లేదని వాపోయారు. తమ దరకాస్తు విషయంలో ఎందుకు ఆలస్యమవుతుందో తెలుసుకునేందుకు మండల, రెవెన్యూ డివిజనల్ అధికారులను ఈ యేడాది మే 28న సమాచారహక్కు చట్టం ద్వారా వివరాలు కోరినా నేటికి ఎలాంటి వివరణ ఇవ్వలేదని బాధత కుటుంబీకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత లక్ష్యంతో పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకాన్ని అమలుచేస్తుంటే తమలాంటి పేదల పట్ల మాడ్గుల రెవెన్యూ అధికారులు మాత్రం ఎనలేని నిర్లక్ష్యం చూపుతున్నట్లు వారు అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ శశంక, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ప్రత్యేక చొరవచూపి మాడ్గుల మండల నిరుపేదలందరికి కళ్యాణలక్ష్మి పథకం వర్తించేలా చర్యలు చేపట్టాలని బాధిత కుటుంబీకులు కామోజు వెంకటయ్య, లక్ష్మమ్మ దంపతులు కోరుతున్నారు.

# ఇష్టంతో చదివితే మంచి భవిష్యత్ : అల్వాల్ సీఐ రాజేందర్‌గౌడ్





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే మంచి భవిష్యత్తు ఉంటుందని అల్వాల్ సీఐ(వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థి) రాజేందర్‌గౌడ్ అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో వివేకానంద జూనియర్, డిగ్రీ కళాశాల ప్రెషర్స్ పార్టీని కళాశాల ప్రిన్సిపాల్ సి.జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్వాల్ సీఐ(వివేకానంద కళాశాల పూర్వ విద్యార్థి) రాజేందర్‌గౌడ్, చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్, కళాశాల చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా అల్వాల్ సీఐ రాజేందర్‌గౌడ్ మాట్లాడుతూ....ఇష్టంతో విద్యనభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చన్నారు. లక్ష్య సాధనలో విద్యార్థులు నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు శ్రద్దగా, క్రమశిక్షణతో చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం కళాశాల చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. కళాశాలకు తన స్వంత భూమిని క్రీడా మైదానం ఏర్పాటుకు ఇస్తానని తెలిపారు. మంచిగా చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. అనంతరం ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి(992/1000) మంచి మార్కులు సాధించిన ఎ.పూజకు కళాశాల యాజమాన్యం ల్యాప్‌టాప్ అందజేశారు. సంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో సీఐ భూపాల్‌శ్రీదర్, రాఘవేందర్‌రెడ్డి, కళాశాల ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాజు, కళాశాల డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 24): ఆమనగల్లు పట్టణంలోని లిటిల్‌స్కాలర్స్ టెక్నోస్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ చుక్క అల్లాజీగౌడ్, కరస్పాండెంట్ కసిరెడ్డి సుజాతసుదర్శన్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు వందమందికి పైగా చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి, బాలబాలికల గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలు అందరిని ఆకట్టుకున్నాయి. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్లుకొట్టే కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చుక్క సావిత్రి, ఉపాధ్యాయులు శర్మ , చెన్నయ్య , హైమావతి, శ్రీజన్య, మమత, తేజ, అలేఖ్య, మధు శ్రీ యాదయ్య, శ్రీశైలం, లక్ష్మి, మేఘన స్వప్న ,సాయి ప్రియ, రాజేశ్వరి నందిని అనూష, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి శెట్టిపల్లి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 24): ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన కొమ్ము సురేష్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ మృతిచెందాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవిసత్యం శనివారం మృతుడి కుటుంబీకులను పరామర్శించి సురేష్ అకాల మృతి బాదాకరమని, అండగా తామున్నామని ఓదార్చారు. అనంతరం వ్యక్తిగతంగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుడు సురేష్ తండ్రి కొమ్ము జంగయ్య అందజేశారు. మాజీ సర్పంచ్ వెంట గ్రామస్థులు, స్థానిక నాయకులు ఉన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కురుమల అభివృద్ధికి చొరవ : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కురుమలు ఎలాంటి ఇబ్బందులు పడినా తన దృష్టికి తీసుకురావాలని రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కురుమ సంఘం సభ్యులు శనివారం కార్పొరేటర్ సాగర్‌గౌడ్, కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తాండ్ర రమేష్‌కుమార్ నూతనంగా ఎన్నిక కావడంతో ఆయనను ఎమ్మెల్యేకు పరిచయం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం పరిధిలో కురుమ సంఘం భవన నిర్మాణం కోసం స్థలాన్ని, నిధులను మంజూరు చేయాలని రమేష్‌కుమార్ గండిపేట్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు ఈదలకంటి యాదయ్యతో కలిసి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు వారు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల ప్రజలకు అండగా ఉంటామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కే.నరేష్ కుమార్, మల్లేష్, విజయ్ కుమార్, కే.వెంకటేష్, పి.రమేష్, ప్రధాన కార్యదర్శులు కే.లక్ష్మణ్, సత్యనారాయణ, ఎస్.విఠలయ్య, ఎం.జగదీశ్వర్, కార్యవర్గ సభ్యులు డి.బాలకృష్ణ, పి.మనోహర్, పి.బాలరాజు, ఎం.సతీష్, ఏ.సాయికాంత్, ఎం.శ్రీశైలం, బీ.ఆంజనేయులు, బీ.రమేష్, టి.నర్సింలు, జి.కృష్ణయ్య, వి.వెంకటేష్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు



కొందుర్గు , మేజర్ న్యూస్ ( ఆగస్టు 24) : మండల పరిధిలోని ఉత్తరాస్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు బదిలిపై వెళ్ళడంతో శనివారం సన్మానకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు బదలీలు కావడం వారి బాద్యత అన్నారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు వీరాచారి, కౌసల్యకు శాలువ పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

# బీజేఎంసీ ఏడవ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**– కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఏడవ డివిజన్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో అభివృద్ధి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శనివారం కార్పోరేషన్ పరిధిలోని ఏడవ డివిజన్ పీఎన్‌టీ కాలనీ, డాక్టర్ కాలనీలలో రూ.53 లక్షలతో నూతన డ్రైనేజీ లైన్, నర్సారెడ్డికాలనీ, రాధానగర్ ఫేస్ 2 లో రూ.60 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులు, పద్మశ్రీ కాలనీలో రూ.50 లక్షలతో నూతన పార్కు పనులను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తోకలిసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వివరించారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, సాగర్‌గౌడ్, సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి నూతన చట్టం దోహదపడుతుంది

● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేవంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో పాల్గొన్న ముఖ్య నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఆగస్టు,24):నూతన రెవెన్యూ చట్టం - 2024 రైతుల భూసమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన తెలంగాణ హక్కుల రికార్డుల నూతన చట్టం - 2024 ముసాయిదా పై అవగాహన కల్పిస్తూ నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్లు, రైతులు,తహశీల్దార్ లు,రిటైర్డ్ తహశీల్దార్ లు,రాజకీయ నేతలు,సీనియర్ సిటిజన్ లతో సూచనలు, సలహాలు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాల పై సదస్సు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... 1971 లో ఆర్ఓఆర్ చట్టం వచ్చింది, 1989 నుండి ఇదే చట్ట ప్రకారం పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ పంపిణీ చేయడం జరిగిందన్నారు. 2020 వరకు కూడా ఈ చట్ట ప్రకారం రెవెన్యూ శాఖ వ్యవహరించిందన్నారు. కోర్టులలో ఈ చట్ట నిబంధనల మేరకు కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. అక్టోబరు 2020 నుండి ధరణి పోర్టల్ ద్వరా ఆన్ లైన్ ద్వారా అప్టేషన్ చేయడమైందన్నారు. ధరణిలో రిజిస్ట్రేషన్ అయిన వెంటనే జాప్యం లేకుండా పాసుపుస్తకం అందించేవారని, కాని కోన్ని సమస్యలు ఎదుర్కోవడం జరిగిందన్నారు. అదేవిధంగా మి అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా అందించాలని కలెక్టరు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సురేష్ పొద్దార్ వికారాబాద్ జాయింట్ కలెక్టరు రిటైర్డ్ తన అభిప్రాయాన్ని తెలుపుతూ... గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించాలని చిన్న చిన్న సమస్యలను తహాసీల్దారు స్థాయిలోనే పరిష్కరించాలని, మ్యూటేషన్ తప్పకుండా చేసిన అనంతరం పట్టా దారు పాసు బుక్కులు అందజేయాలని తెలిపారు. 1971 లోని భూ సంస్కరణ చట్టాలను బేస్ చేసుకొని ప్రజలకు, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా నూతన చట్టాలను రూపొందించాలని తెలిపారు. డా.జి. మల్లీకార్జున్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ... భూ సంస్కరణలలో పట్వారీ సిస్టం చాలా పాతది, చాలా ఖచ్చితమైనది, ఈ పద్దతిలో చిన్న చిన్న పొరపాటులు తప్ప ఇబ్బందులు ఎక్కువగా ఉండేవి కావని తెలుస్తున్నదని అన్నారు. నూతన చట్టాలను రూపొందించేప్పుడు గతంలో జరిగిన తప్పులను సవరిస్తూ సర్వే డిపార్టుమెంటు వాళ్ల సహాకారం తీసుకుంటు రికార్డులను తప్పులు లేకుండా సవరించి వాటి ద్వారా కొత్త చట్టాలను రూపొందించాలని అభిప్రాయపడ్డారు. రెవెన్యూ ట్రిబ్యులనల్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. రవీంద్రబాబు, రిటైర్డ్ డిప్యూటి కలెక్టరు తన అభిప్రాయాన్ని తెలియజేస్తూ... గ్రామస్థాయిలలో ఐఆర్ఓ వ్యవస్థ తప్పనిసరిగా ఉండాలని, గ్రామాలలో జరిగే చిన్న చిన్న భూ సమస్యలను విఆర్ఓలు తహాసీల్దారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరిస్తారన్నారు. మ్యూటేషన్ తప్పనిసరిగా చేయాలన్నారు. పి.అశ్విన్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ నల్సార్ యూనివర్సిటి మాట్లాడుతూ... చట్టాలను రూపొందించేప్పుడు స్పష్టమైన ఆదేశాలను పొందుపరచాలన్నారు .చట్టం తయారు చేసే వారికి చట్టం అమలు చేసేవారికి గ్యాప్ రాకుండా ఉండాలన్నారు. ఎవరి కోసం చట్టాలు రూపొందిస్తున్నామో వారికి ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూ తగాదాలు కోర్టులలో పరిష్కారానికి చాలా కాలం పడుతుందని భూ సంస్కరణలకు సంబంధించి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలన్నారు.అందులో జడ్జి,రెవెన్యూ ఉన్నతాధికారులను కమిటీలుగా ఏర్పాటు చేయాలన్నారు. గ్రామస్థాయిలలో ఉచితంగా సలహాలు, సూచనలు అందించేందు కస్టమర్ కేర్ సర్వీసును ఏర్పాటు చేయాలని సూచించారు. వీరే కాకుండా ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది,రైతులు, పాల్గొని వారి వారి సలహాలను సూచనలను కలెక్టర్‌కి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రామ్మోహాన్, ఆర్డిఓలు, తహాసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాధాలను నివారించండి

● ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలి
● మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం.వి శ్రీనివాసరావు, సి ఐ సూర్య నాయక్
● పల్లవి మోడల్ స్కూల్‌లో ట్రాఫిక్ నియమాల అవగాహన సదస్సు



అవగాహన కల్పిస్తున్న మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం.వి శ్రీనివాసరావు, సి ఐ సూర్య నాయక్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఆగస్ట్ 24)ః ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం.వి శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు శనివారం బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు పాఠశాల డ్రైవర్లకు, ప్రవేట్ డ్రైవర్ల కు అయన పలు సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాతో ట్రాఫిక్ సమస్యలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని,18 సంవత్సరాలు నిండని వారు వాహనాలను నడపరాదని తెలియజేశారు. ఎవరైన మైనర్లు వాహనం నడిపిన వారే కాకుండా తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని, వాహానాలలో కూడా పరిమితికి మించకుండా ప్రయాణికులు ప్రయాణించకూడదని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వలన ప్రమాదాలు ఎక్కువగాచోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదలను నివారించండం ఒక్కటే మార్గమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ పి.పరశురాం, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ సూర్య నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి అటవీ ప్రాంతాన్ని సందర్శించిన ట్రైనీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు



అనంతగిరిలో ట్రైనీ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు24) : తెలంగాణ ఫారెస్ట్ అకాడమి దూలపల్లిలో శిక్షణ పొందుతున్న 33 మంది ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ఫీల్డ్ శిక్షణలో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లాలో అటవీ శాఖ చేపట్టిన వివిధ పనులను సందర్శించారు. ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్, ఇక్కడ అభివృద్ధి చెందుతున్న టూరిజం, పార్కింగ్, ట్రిక్కింగ్ ఏరియా, వాచ్ టవర్, గ్రాస్ ల్యాండ్ ఏరియా తదితర ప్రాంతాలను స్టడీ చేశారు. ఈ సందర్బంగా జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ.....అటవీ భూముల సంరక్షణ, అడవుల అభివృద్ధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు ప్రధానమైన పాత్ర పోషిస్తారని చెప్పారు. ఈ క్రమంలో బీట్ ఆఫీసర్ల పై వత్తిడి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వృత్తి పరమైన వత్తిడిలను అధిగమించడానికి అటు సమాజంలోని వ్యక్తులతో పాటు తన సహచరులతో తన పైన ఇతరుల ఇతర అధికారులతో ఆరోగ్యకరమైన సంబంధాలు నెలకొల్పుకోవాలని సూచించారు. ఒక్కొక్క ప్రాంతంలోని అడవులకు ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుందని, దానిని బీట్ ఆఫీసురే గుర్తించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యామ్ కుమార్, వికారాబాద్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అరుణ, తెలంగాణ ఫారెస్ట్ అకాడమి అసిస్టెంట్ పోస్ట్ డైరెక్టర్ సుభాష్ చంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ యందు 10 తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు సెప్టెంబర్ 10వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలి

● కోఆర్డినేటర్ కె. వెంకటయ్య



కో ఆర్డినేటర్ వెంకటయ్య.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఆగస్టు24) :ఓపెన్ స్కూల్ ద్వారా దూరవిద్య మాధ్యమంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్లు జరుగుచున్నాయని, రెగ్యులర్ గా చదువుకోలేని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోఆర్డినేటర్ కె. వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్ట్ 31వ తేదీ నాటికి పదో తరగతిలో అడ్మిషన్ పొందుటకు విద్యార్థులు 14 సంవత్సరాలు, ఇంటర్ విద్యార్థులు 15 సంవత్సరాలు నిండి ఉండాలని తెలిపారు. అదేవిధంగా సప్లమెంటరీ విద్యార్థులు ఈ నెల ఆగస్టు 30 తేదీ వరకు ఫీజు చెల్లించాలని ఆయన అన్నారు. 25 రూపాయల ఫైన్ తో సెప్టెంబర్ 4వ తేదీ, 50 రూపాయల ఫైన్ తో సెప్టెంబర్ 9వ తేదీ వరకు చెల్లించాలని అన్నారు.

# జోనల్ సెక్రటరీగా శివప్రసాద్ ఎన్నిక



పెద్దేముల్ జోనర్ సెక్రెటరీగా ఎంపికైన ఎం.శివ ప్రసాద్.

కోటపల్లి ,మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): వికారాబాద్ జిల్లా ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్ ఫెడరేషన్ పెద్దముల్ జోనల్ సెక్రెటరీగా ఎం శివప్రసాద్ ను ఎన్నుకోవడం జరిగిందని మండల విద్యాధికారి చంద్రప్ప తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా స్థాయిలో జరిగిన సమావేశంలో ఎస్ జి ఎఫ్ పెద్దముల్ జోనల్ సెక్రెటరీగా జడ్పీహెచ్ఎస్ కోటపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఎం శివప్రసాద్ ను పెద్దముల్ జోన్ పరిధిలోని కోటపల్లి, దారూర్, పెద్దముల్ మూడు మండలాలలోని పాఠశాలల్లో జరిగే గేమ్స్ ను జోనల్ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలిపారు. కోటపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ఎం శివప్రసాద్ ను జోనల్ సెక్రటరీగా ఎన్నిక కావడంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చిరెడ్డి, వెంకట్ నరసింహారెడ్డి, మోహన్, రామ్ రెడ్డి, తిరుమలయ్య, మురళీమోహన్, మల్లేశం, లక్ష్మణ్, యాస్మిన్ బేగం, అంజయ్య, యాదవ రెడ్డి, ఫాతిమా బేగం, శ్రీనివాస్, వెంకటేష్, నవీన్ రాజ్ కుమార్ లు అభినందించారు.

# శ్రీ రామలింగేశ్వర కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ కామేశ్వరి.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ఃకుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీరామాలింగేశ్వర కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరంలో చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి మాట్లాడుతూ... జూనియర్ విద్యార్థులకు అవసర మైన సలహాలు అందిస్తూ, వారు తమ లక్ష్యసాధనకు కృషి చేసే విధంగా దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదఎడుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వెంకట్ రెడ్డి, సాయిలు, గోపాల్, కృష్ణయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



డాన్స్ చేస్తున్న విద్యార్థులు.

# రుణమాఫీపై కాంగ్రెస్‌ను విమర్శించే ముందు బిఆర్ఎస్ ఆత్మవిమర్శ చేసుకోవాలి

▶▶ బిఆర్ఎస్ లక్ష రూపాయల రుణమాఫీ తో రైతులను మభ్యపెట్టినా పదేండ్లు గడిచినా బ్యాంకుల్లోనే పట్టాదారు పాస్‌బుక్కులు

▶▶ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన రూ.2లక్షల రుణమాఫీని కేవలం నెలరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిచూపింది

▶▶ కాంగ్రెస్‌ను విమర్శించే ముందు తమ హాయంలో చేసిన రుణమాఫీతో రైతులకు ఏం ఒరిగిందో బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలి : కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎగిరిశెట్టి సత్యం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(ఆగస్టు 24): రుణమాఫీపై కాంగ్రెస్‌ను విమర్శించేముందు బిఆర్ఎస్ నాయకులు ఆత్మవిమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, తెలంగాణ శాలివాహన సంఘం రాష్ట్ర నాయకులు ఎగిరిశెట్టి సత్యంప్రజాపతి అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెట్టి నాలుగు విడతలుగా చెల్లించిన నిధులు బ్యాంకుల వడ్డీకే సరిపోయి పట్టాదారు పాస్‌బుక్కులు బ్యాంకుల్లోనే మూలుగుతున్న వాస్తవం ప్రజలందరికి తెలుసునని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామంలో శనివారం సత్యం ప్రజాపతి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పేరుతో అరకొర నిధులు ఇచ్చి రైతులను మభ్యపెట్టినట్లు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసి రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను కనుమరుగు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని ఆయన దుయ్యబట్టారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్‌కార్డు జారీచేయకపోగా వ్యవసాయరంగాన్ని నిర్వీర్యం చేసి రైతుబంధు పేరుతో వందల ఎకరాలు ఉన్న భూస్వాములు, బడా వ్యాపారవేత్తలకు కోట్ల రూపాయల ప్రజాధనాన్ని అప్పనంగా అప్పజెప్పింది నిజం కాదా అని సత్యంప్రజాపతి ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సాగుతున్నదని, 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామి మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో 2లక్షల రూపాయల లోపు పంట రుణాలను మాఫీ చేస్తూ అన్నదాతల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీలో భాగంగా 2018 డిసెంబర్12 నుండి 2023 డిసెంబర్ 9నాటికి తెలంగాణలోని 40 బ్యాంకుల్లో పంట రుణాలు పొందిన 22లక్షల మంది రైతులకు ఈ యేడాది జూలై 15 నుండి ఆగస్టు 15లోగా కేవలం నెలరోజుల్లో మూడు విడతలుగా 18వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీకి చెల్లించినట్లు సత్యం ప్రజాపతి వివరించారు. అంతేగాకుండ ఇంకను బ్యాంకు అధికారుల తప్పిదాలు, ఆధార్‌కార్డు, రేషన్ కార్డుల్లో తప్పిదాల వంటి వివిధ కారణాలతో రుణమాఫీ వర్తించని, లిస్టులో పేర్లులేని రైతులను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించి 2లక్షల రూపాయల లోపు రుణమాఫీ జరిగేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను సమర్ధవంతంగా అమలుచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఏమి ఒరిగిందో గుర్తించాలని సత్యం ప్రజాపతి హితవుపలికారు. బిఆర్ఎస్ నాయకులకు తమ 10యేండ్ల పాలనలో రుణమాఫీ, వ్యవసాయరంగానికి రాయితీ, రైతుల ఇబ్బందులు ఎందుకు గుర్తుకు రాలేదో ఆ పార్టీ నాయకులు ప్రజలకు జవాబు చెప్పాలని సత్యం ప్రజాపతి కోరారు. ఇప్పటికైనా కాంగ్రెస్‌ను విమర్శించడం మానీ తెలంగాణ అభివృద్ధికి బిఆర్ఎస్ కలిసిరావాలని ఆయన కోరారు.

# గణేష్ ఉత్సవకమిటీలన్ని ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

★పీస్‌కమిటి సమావేశంలో కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు





కొత్తూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): గణేష్ నవరాత్రోత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేలా ప్రజలంతా పోలీసుశాఖకు సహకరించాలని కొత్తూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మారావు కోరారు. గణేష్ ఉత్సవ కమిటీలన్ని విధిగా ప్రభుత్వ నిబంధనలు పాటించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాలని ఆయన పేర్కొన్నారు. రాబోవు గణేష్ నవరాత్రోత్సవాలను పురసకరించుకొని శనవారం సి.ఐ నర్సింహ్మారావు ఆధ్వర్యంలో కొత్తూర్ మండల కేంద్రంలో వివధ పార్టీలు, సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవకమిటిలతో పీస్ కమిటిని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా స.ఐ మాట్లాడుతూ ఉత్సవకమిటీలన్ని మండపాల ఏర్పాటు మొదలుకొని నిమర్జనం వరకు నిబంధనలు పాటించాలన్నారు. మండపాల ఏర్పాటుతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు తమ వివరాలను విధిగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో నమోదుచేసుకొని అనుమతి పొందాలని సూచించారు. అదేవిధంగా మండపాలకు విద్యుత్ సరఫరా కు ఆ శాఖ అధికారులచే అనుమతి పొందాలని, రాత్రి 10గంటల తర్వాత ఎలాంటి సౌండ్ సిస్టమ్‌ను ఉపయోగించరాదని, నిమర్జన సమయంలో ఎలాంటి అవాంఛనీ య ఘటనలు చోటుచేసుకోకుండ ఉత్సవకమిటీలన్ని సహకరించాలని సి.ఐ పేర్కొన్నారు. శాంతయుత వాతావరణలో గణేష్ నవరాత్రోత్సవాలను నిర్వహించేలా ఉత్సవకమిటిలు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవకమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి హత్య కేసును ఛేదించిన బాలాపూర్ పోలీసులు

★తన ప్రియురాలితో చాటింగ్ చేస్తున్నాడనే అనుమానంతో హత్య ★ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 24):బాలాపూర్ మండలంలో సంచలనం సృష్టించిన ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థి ప్రశాంత్ హత్య కేసును బాలాపూర్ పోలీసులు చేదించారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ భూపతి సహకారంతో డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధు, షేక్ యూసుఫ్ జానీ, ప్రసాద్, నాగరాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నేతృత్వంలో నిందితులనుబాలాపూర్,కుర్మల్ గూడ,హెచ్.పీ గ్యాస్ గోడౌన్ లో పట్టుకొని అరెస్టు చేశారు. తన ప్రియురాలితో చాటింగ్ చేశాడనే అనుమానంతోనే ఇంజనీరింగ్ చదువుతున్న ప్రశాంత్ ను హత్య చేశారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలను మహేశ్వరం జోన్ డిసిపి సునీత రెడ్డి,ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి శనివారం వెల్లడించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముంద్రు ప్రశాంత్(21) బాలాపూర్ గ్రామం మాంకాలమ్మ దేవాలయ సమీపంలో నివాసం ఉంటూ నాదర్గుల్ లోని (ఎమ్ వి ఎస్ఆర్) కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. ఈనెల 22న బాలాపూర్ గ్రామంలోని గణేష్ చౌక్ సమీపంలో మంది:37 రెస్టారెంట్ కు అతని స్నేహితులు,సుమంత్, మహేష్ మరికొందరితో కలిసి పాన్ షాప్ వద్ద సిగరెట్ కొనుగోలు చేశారు. అతని స్నేహితుడు పోచబోయిన మాధవ్ యాదవ్ తన ప్రియురాలితో చాటింగ్ చేస్తున్నాడనే పగతో మాటామంతి పెరిగి ప్రశాంత్ ను మాధవ్ యాదవ్ తనతో తెచ్చుకున్న కత్తితో పొడిచి హత్య చేశారు. అనంతరం నిందితులంతా అక్కడి నుంచి పారిపోయారు. **నిందితులు.... ఏ1) పోచబోయిన మాధవ్ యాదవ్(24) ఏ2) చింతల మహేష్ యాదవ్(25) ఏ3) రామోజు సుమంత్ చారి(21) ఏ4) నల్లపూసల మహేష్ ఏ5) దొడ్డి హరీష్(23) ఏ6) మాదాపురం అఖిల్ కిరణ్ కుమార్(20) ఏ7) కోహెడ యశ్వంత్(19) గా** గుర్తించి అరెస్టు చేశారు. విచారణలో నిందితులు ఈ నేరం అంగీకరించారు. నిందితుల నుండి ఒక కత్తి, రక్తంతో తడిసిన బట్టలు,6మొబైల్ ఫోన్లు, హీరో హోండా బైక్ ను స్వాధీనం చేసుకున్నారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ టీ భూపతి సహకారంతో చాకచక్యంగా, చిత్తశుద్ధితో హత్య కేసును చేదించిన బాలాపూర్ డిఐ ఏ.మధు, పోలీసు సిబ్బందిని రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ జీ సుధీర్ బాబు, మహేశ్వరం జోన్ డిసిపి డి.సునీత రెడ్డి,ఏడిసిపి బివి సత్యనారాయణ అభినందించారు.

## గుడితాండలో దొంగల స్వైరవహారం – 12 మేకలు, గొర్రెలు అపహరణ

★8 గొర్రెలు, 4 మేకల అపహరణ –పోలీసులను ఆశ్రయించిన బాధితులు

★ సంఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించిన ఎస్.ఐ నాగరాజుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): మాడ్గుల మండలం గుడితాండలో శుక్రవారం అర్ధరాత్రి 2గంటల సమయంలో గుర్తుతెలియని దొంగలు ప్రవేశించి తాండవాసులకు చెందిన 5గొర్రెలు, మూడు గొర్రెపొటేళ్ళు, 2మేకలు, మరో రెండు మేకపోతులను అపహరించినట్లు గుడితాండ తాజా మాజీ సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్ తెలిపారు. తమ జివాలు దొంగతనానికి గురైనట్లు గుర్తించిన బాధిత కుటుంబీకులు శనివారం మాడ్గుల పోలీసులను ఆశ్రయించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా గుర్తుతెలియని దొంగలు అర్ధరాత్రి తాండలో ప్రవేశించి వడ్యావత్ రాందాస్ గొర్రెల పాక నుండ 5 గొర్రెలు, 3 గొర్రెపొటేళ్ళు, 2 మేకలను అపహరించగా ఇదే తాండకు చెందిన వి. సీతారాంకు చెందిన ఒక మేకపోతు, వి.సరియాకు చెందిన ఒక మేకపోతును మొత్తం 12 జివాలను అపహరించుకువెళ్ళినట్లు మాజీ సర్పంచ్ వెల్లడించారు. బాధిత కుటుంబీకుల ఫిర్యాదు మేరకు మాడ్గుల ఎస్.ఐ సి.హెచ్. నాగరాజుగౌడ్ ఘటనాస్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు. కాగా గుడతాండలో గతంలోనే సిసి కెమెరాలు ఏర్పాటుచేసినప్పటికి ప్రస్తుతం అవి పనిచేయడం లేదని తెలిసింది.

## హిమాయత్‌సాగర్ ఇందిరమ్మ ఇళ్లల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం రాము



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ ఇందిరమ్మ నివాసాలలో భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందని కార్పొరేటర్ ముద్దం రాము అన్నారు. శనివారం హిమాయత్‌సాగర్‌లోని ఇందిరమ్మ నివాసాలలో రూ.75 లక్షలతో సీసీ రోడ్డు పనులు, భూగర్భ డ్రైనేజీ పనులను ఆయన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ.. దశాబ్ధ కాలం నుంచి ఇందిరమ్మ ఇళ్లల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ అన్నారు. ఈ మేరకు సమస్యను కౌన్సిల్ సభ్యులకు వివరించడంతో వారు సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. తాను పోరాడి నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, స్థానిక నాయకులు జ్ఞానేశ్వర్, అర్జున్, భాస్కర్, నర్సింగ్‌రావు, నాగేష్ యాదవ్, రావు, జి.రాజు, నరేష్, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో క్రీడావ స్తువుల కొనుగోలుకు ఫ్యాక్స్ డైరెక్టర్ రూ.10వేల విరాళం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): కడ్తాల్ మండలం రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆగస్టు 15న నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్రీడాభివృద్ధికి సహకరిస్తానని సింగిల్‌విండో డైరెక్టర్, గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ హామి ఇచ్చారు. ఈ మేరకు శనివారం పాఠశాలను సందర్శించి పాఠశాలలో క్రీడావస్తువుల కొనుగోలుకు 10వేల రూపాయల విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, పిఈటి సాబేర్‌లకు అందజేశారు. అనంతరం గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్‌లో కూడ పాఠశాల అభివృద్ధికి సహాకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో క్రీడావస్తువుల కొనుగోలుకు విరాళం అందజేసిన సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్‌ను పూలమాలలు శాలువాలతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో స్థానికులు నార్ధన్‌గౌడ్, రాఘవేందర్, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు స్వరూప, అశోక్, సతీష్, హెలెన్, రమేష్, మంజుల, వినోద్, శ్రీదేవి, పిఈటి సాబేర్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాడార్ స్టేషన్ నిర్మాణాన్ని పునరాలోచించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ
- ప్రతి రైతుకు అమలు చేయాలి
- ధరణి సమస్యలు పరిష్కరించాలి
- ఏఐకెఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ముద్ద వీర మల్లప్ప కన్వెన్షన్ హాల్లో ఏఐకెఎంఎస్ అఖిల భారత రైతు కూలి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి కోటేశ్వరరావు మండల వెంకన్న మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లాలో నేవీ ఆర్డర్ స్టేషన్ నిర్మాణం కోసం 12 లక్షల చెట్ల కొట్టివేతను ఉపసంహరించుకోవాలన్నారు. అడవులను రక్షించాలి ప్రకృతిని కాపాడుకోవాలి నిరుపయోగమైనటువంటి అనేక భూములు దేశంలో ఉన్నాయి అలాంటి చోట రాడ్డా స్టేషన్ ఏర్పాటు కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల కొరకు ప్రభుత్వం కృషి చేయాలికాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినటువంటి రెండు లక్షల రైతు రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ అమలు చేయాలిరైతుల పాలిట శాపంగా మారిన ధరణి సమస్యలను పరిష్కరించాలి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి సమస్యల కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు కానీ ధరణి సమస్యలతో రైతులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు వెంటనే ధరణి సమస్యలను పరిష్కరించాలికౌలు రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలి కాలు రైతులకు పెట్టుబడి సాయం అందించడం కోసం ప్రత్యేక పాలసీని తయారు చేసి కౌలు రైతులను ఆదుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వై మహేందర్, నాయకులు డేవిడ్ కుమార్, నాగేశ్వరరావు, భూమన్న, సారంగపాణి, నరసయ్య మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలి

- వికారాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులు



బాధితులను పరామర్శిస్తున్న దృశ్యం

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః కల్తీకల్లు అమ్మేవారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కల్తీ కల్లు బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని వికారాబాద్ బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. వికారాబాద్ మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలో గత 6 రోజుల క్రితం కల్తీ కల్లు త్రాగి అస్వస్థతకు గురై వివిధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని శనివారం వికారాబాద్ బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు పార్టీ మండల అధ్యక్షుడు కమల్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు రాంరెడ్డి ,పడగల అశోకు ,మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి గాయాజ్ ,ఎం రమేష్ ,పాండు, మహిపాల్ నాయక్, రాజు, మల్లేష్ యాదవ్, అంజి , పరామర్శించిన వారిలో ఉన్నారు. వికారాబాద్ మిషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వీరంపల్లి కల్లు బాధితులను పరామర్శించి వివరాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కమల్ రెడ్డి మాట్లాడుతూ కల్తీకల్లు బాధితులను ప్రభుత్వ ఆదుకోవాలని, మెరుగైన వైద్యం అందించాలని అధికారులు ఎక్సైజ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బిఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయాజ్ మాట్లాడుతూ.... బాధితులను అవమానపరిచే విధంగా ఎక్సైజ్ సూపర్డెంట్ నీళ్ల వల్లనే ఇలా జరిగిందని చెప్పడం సరైనది కాదని, బాధితులే స్వయంగా మేము కల్లు తాగినందుకే మాకు ఇలా జరిగిందని ఒకవేళ త్రాగునీరు వాళ్ళు అయితే మా కుటుంబ సభ్యులకు ఎందుకు జరగలేదని అంటున్నారు దీనికి సూపర్డెంట్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ సూపర్డెంట్ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ బాధితులను మెరుగైన వైద్యం కోసం అందరిని హైదరాబాద్కు తరలించి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వికారాబాద్ మిషన్ హాస్పిటల్ లో మాసన్న గారి వెంకటమ్మ 65 సంవత్సరాల వృద్ధురాలు సీరియస్ కండిషన్లో ఉన్నారని వారిని హైదరాబాద్ తరలించాలని డిమాండ్ చేశారు.కల్తీ కల్లు అమ్మేవారిని అమ్మకుండా లైసెన్స్ లు రద్దు చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమం బిఆర్ ఎస్ నాయకులు ఉన్నారు.

# జుంటుపల్లి రామస్వామి దేవాలయంలో పోటెత్తిన భక్తులు

- అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది
- అన్నం పరబ్రహ్మ స్వరూపం





యాలాల మేజర్ న్యూస్ (అగస్టు24) మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామ చివరు ప్రాంతంలో దట్టమైన అడవి ప్రాంతంలో ఎ్తన కొండలు పక్కనే గలగలపారే సెలయేర్లు అటు పక్కన జుంటుపల్లి,ప్రాజెక్ట్ అహ్లాదకరమైన పచ్చని పకృతి పంట పొలాలు ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి,(బ్రహ్మసూత్రం కలిగిన) శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో కోనేరులో భక్తులు పెద్ద ఎత్తున స్నానాలు ఆచరించి మూడవ శ్రావణ శనివారం మినీ జాతరగా పోటెత్తిన భక్తులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు వంటవారపు చేసుకుని ఉపవాసలు విడిచారు తాండూరు పట్టణానికి చెందిన (హైదరాబాద్ ) బిచ్చల మల్లయ్య,కుమారుడు నితిన్ శ్రావణ మాసంలో ప్రతి సంవత్సరం శాశ్వతంగా శనివారం అన్నదానం నిర్వహిస్తారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ ప్రధానార్చకులు వదిరాజ్ జోషి,వేదమంత్రోచ్చారణలతో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ చైర్మన్ హన్మంత్ రావు అన్నదానం నిర్వహించిన బిచ్చల మల్లయ్య నితిన్ ను ఘనంగా సన్మానించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కిషన్ రావు,జంగం రాజు స్వామి దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు డాక్టర్ రవీందర్ రావు,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి కొడంగల్,కర్ణాటక మహారాష్ట్ర సోలాపూర్ వికారాబాద్,పరిగి ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందజేత

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి



లబ్దిదారులకు చెక్కులను అందజేసిన దృశ్యం.

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః వికారాబాద్ మున్సిపల్ లోని వివిధ వార్డులకు సంబందించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకి వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా 37 చెక్కులు (సుమారు 10 లక్షలు) రూపాయలు చెక్కులను అందజేశారు. నిరుపేద కుటుంబలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



తాండూరు రూరల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః తాండూర్ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల వల్ల నేడు విద్యుత్ అంతరాయం ఉండనున్నట్లు డిఈ భాను ప్రసాద్ వెల్లడించారు. ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాల వరకు తాండూర్ మండలంలోని గౌతాపూర్, కోటబస్వల్లి, కరన్ కోట్, బషీరాబాద్ మండలంలోని ఉప కేంద్రంలోని అన్ని గ్రామాలలో మరియు పెదేముల్ మండలంలోని అన్ని ఉపకేంద్రాలలో విద్యుత్ అంతరాయం కోట్ పల్లి మండలంలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ శాఖ తాండూర్ డిఈ భానుప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# వాహన తనిఖీల్లో పట్టుబడ్డ బైక్ దొంగ

- నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు



కీసర,మేజర్ న్యూస్(ఆగస్టు,24):కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అవినాష్ వాహన తనిఖీల్లో పట్టుబడ్డాడు.కీసర, కుషాయిగూడ , కోదాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర కలిగిన అవినాష్ ,నాగారం మున్సిపల్ రాంపల్లి చౌరస్తాలో కీసర పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా పోలీసులను చూసి బైక్ వదిలి పరారు కావడంతో నిందితున్ని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడు అవినాష్ ను విచారించగా మొత్తము 5 ద్విచక్ర వాహనాలు దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు.అందులో... కీసర పోలీసు స్టేషన్ పరిధిలో 4 ద్విచక్ర వాహనాలు, మరియు బీబీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక ద్విచక్ర వహణంను సీజ్ చేయడం జరిగిందని పోలీస్ లు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు.

# జుంటుపల్లి రోడ్డు పనులకు మోక్షం లభించేనా

● నిధులు పుష్కలంగా ఉన్న నిర్లక్ష్యం ఎందుకు
● 2020లో రు.2.68 కోట్లతో బీటీ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజురు ● సీఎం సొంత కొడంగల్ నియోజకవర్గంలోని నాగారం అన్నారం రుద్రారం గ్రామలకు కష్టాలు ● అడుగుగడుగునా మోకాళ్ళలోతు గుంతలు
● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేకంగా చొరవచూపాలంటున్న స్థానికులు



రోడ్డుపై నిలిచిన నీరు

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ః మండల పరిధిలోనొ జుంటుపల్లి మేజర్ గ్రామ పంచాయతీకి ప్రతి రోజు చుట్టు ఉన్న గ్రామల ప్రజలు,రైతులు విద్యార్థులు ఎంతో మంది ప్రయాణం సాగిస్తుంటారు. ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ప్రతి రోజుల వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. జుంటుపల్లి ప్రాజెక్టు సందర్శన కోసం పర్యటకులు వస్తుంటారు. కాని జుంటుపల్లి గ్రామానికి వెళ్లాలంటే నరకం అనుభవించాల్సిందే. బొంబాయి నేషనల్ హైవే,బండమీదిపల్లి గేటు నుండి పగిడిపల్లి,జుంటుపల్లి దేవాలయం మీదుగా కంకర పరిచారు. బిటి రోడ్డు నిలిచిపోయింది అనంతరం చెన్నారం



అడుగడుగా గుంతలు

నుండి పగిడిపల్లి గ్రామం మీదుగా కొడంగల్ నియోజకవర్గం నాగారం రుద్రారం, అన్నారం, కంకర రోడ్డు మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ సడక్ యోజన పథకం ద్వారా 2020 సంవత్సరంలో రు, 2.68 కోట్లతో చెన్నారం,అక్కంపల్లి, పగిడిపల్లి,నాగారం రుద్రారం అన్నారం. గ్రామలకు దాదాపు 5 కిలోమీటర్లు మేర రహదారికి సదరు కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు రోడ్డుకు కాల్వట్లు పూర్తి చేశారు. కంకర పరిచి బీటీ రోడ్డు వేయకపోవడంతో అడుగు అడుగున మోకాళ్ళలోతు గుంతలు ఏర్పడి ఆటోలు ద్విచక్ర వాహనాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొడంగల్ నియోజకవర్గనికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం తాండూరు పట్టణానికి వ్యాపారం నిమిత్తం కోసం బిజినెస్ కోసం ప్రతిరోజు వంద సంఖ్యలో తాండూరుకు వస్తుంటారు సీఎం సొంత నియోజకవర్గంలోని గ్రామలు నాగారం, అన్నారం, రుద్రారం నుండి తాండూర్ నియోజకవర్గంలోని నీళ్లపల్లి,మైల్వార్ మీదనుండి కర్ణాటక ముదేళి, సేడం, గుర్మిటుకాల్ లింకు రోడ్ ద్వారా వెళ్లవచ్చు బీటీ రోడ్డు లేకపోవడంతో నాన్న అవస్థలు పడుతున్న వివిధ గ్రామాల ప్రజలు నిధులు ఉన్నా కూడా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నిత్యం రోడ్డు ప్రమాదం జరిగిన వివిధ అధికారులు స్పందించకపోవడం విడ్డూరం, 2020 సంవత్సరంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రారంభించిన నాలుగు సంవత్సరాలు దాటుతున్న రోడ్డు పూర్తి చేయించడంలో పంచాయతీరాజ్ అధికారులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

# గణేష్ నవరాత్రోత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలి

● పీస్‌కమిటి సమావేశంలో నందిగామ సి.ఐ ప్రసాద్, ఎస్.ఐ గోపాలకృష్ణలు



సమావేశంలో మాట్లాడుతున్న నందిగామ సి.ఐ ప్రసాద్

నందిగామ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24): గణేష్ నవరాత్రోత్సవాలను కులమతాలకు అతీతంగా ప్రజలంతా కలిసిమెలిసి జరుపుకోవాలని నందిగామ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాలకృష్ణలు కోరారు. నవరాత్రుల సందర్భంగా రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండ ఉత్సవ మండపాల ఏర్పాటుతో పాటు రాత్రి 10 తరువాత సౌండ్ సిస్టమ్‌లతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఉత్సవకమిటిలు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని వారు పేర్కొన్నారు. రాబోయే వినాయకచవితి, నవరాత్రులను పురస్కరించుకొని శనివారం వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, గణేష్ ఉత్సవకమిటీలతో సి.ఐ



సమావేశానికి హాజరైన పార్టీలు, సంఘాల నాయకులు, ఉత్సవకమిటీలు

ప్రసాద్ ఆధ్వర్యంలో పీస్ కమిటి మీటింగ్ ఏర్పాటుచేశారు. స్థానిక రైతువేదిక భవనంలో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో సి.ఐ ప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవకమిటిలు విధిగా నందిగామ పోలీస్‌స్టేషన్‌లో తమ వివరాలు నమోదుచేసుకొని అనుమతి పొందాలని సూచించారు. ఉత్సవ మండపాల ఏర్పాటులో ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, మండపాల ఎదుట గుర్తుతెలియని, అనుమానిత వ్యక్తుల సంచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. అదే విధంగా మండపాలకు విద్యుత్ అనుమతులు పొందడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు, ప్రతిరోజు రాత్రి 10 గంటల వరకు మాత్రమే నిర్ణీత సౌండ్ సిస్టమ్ ఉండేలా నిర్వాహకులు నిబంధనలు పాటించాలని సి.ఐ వివరించారు. ఈ సమావేశంలో వివిధ సంఘాలు, పార్టీల నాయకులు, ఉత్సవకమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

● మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ఃసమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు రాములు, బస్వ, శేఖర్, వెంకటేశ్వరరావు ను పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. అదే విధంగా నూతనంగా వచ్చిన వీరేశం, రమేష్, సోమ్లా, సంతోషి ఉపాధ్యాయులను మండల విద్యా వనరుల కేంద్రం మరియు పిఆర్టియు టీజీ కుల్కచర్ల మండల శాఖ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ... ఉద్యోగంలో బదిలీలు సర్వసాధారణమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శరత్ కృష్ణ, పిఆర్టియు మండల అధ్యక్షులు వెంకటేష్, గౌరవ అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు గౌడ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.

# లబ్దిదారులకు కళ్యాణాలక్ష్మీ,షాదీముబాకర్,సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



లబ్దిదారులకు చెక్కులు అందజేస్తున్న స్పీకర్.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఆగస్టు24)ఃవికారాబాద్ మండలంలోని లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మీ, షాదీమూబారక్-11,సీఎంఆర్ఎఫ్-25 చెక్కులను శనివారం వికారాబాద్ పట్టణంలోని ప్రజాభవనంలో రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిలాపాటి రాజశేఖర్ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రభుత్వ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణా జన్మాష్టామి వేడుకలు



కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో శ్రీకృష్ణష్టమి వేడుకలు

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఆగస్టు 24 ) : శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా శనివారం కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రదానోపాద్యాయులు నవీన్‌కుమార్ మాట్లాడుతూ... విద్యతో పాటు మన తెలంగాణ సంస్కృతిక కార్యక్రమాల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. విద్యార్థులు మన భారతదేశ సంస్కృతి సంప్రాదాయాలను మరవొద్దని అన్నారు. విద్యార్థులు అందరు కలిసి సంస్కృతిక కార్యక్రమాలలో పాలుపంచుకుని శ్రీకృష్ణ వేషాదాంణలతో అందరిని ఆకట్టుకున్నారు. మరికొంతమంది చిన్నారులు గోపిక వేషాదారణలతో కోలాటం వేస్తూ కృష్ణయ్యకు ఇష్టమైన వెన్నముద్దలను తినిపించారు. చిన్నారులు నృత్యాలు చేస్తూ, ఉట్లు కొట్టి మన హిందు సంస్కృతి సంప్రదాయన్ని చాటిచెప్పారు. సత్యసాయి పాఠశాలలో శ్రీకృష్ణుని వేషదారణలో హిమాన్షుచూడ చక్కగా కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు విద్యార్థులు, చిన్నారులు పాల్గోన్నారు.



చిన్ని కృష్ణయ్య గోపికమ్మ వేషదారణలతో చిన్నారులు

# నార్సింగి మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను సహించేది లేదు

● మున్సిపల్ అధికారులు



కూల్చివేసిన దృశ్యాలు

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24) : నార్సింగి మున్సిపాలిటీలో చేపట్టే అక్రమ నిర్మాణాలను సహించేది లేదని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 60, 61 లలో అక్రమంగా నిర్మించిన 28 షెటర్లను అధికారులు కూల్చివేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలోచేపట్టే పనులకు తప్పనిసరిగా అనుమతులు ఉండాలన్నారు. అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎక్కడ అక్రమ నిర్మాణాలను గుర్తించినా సత్వర చర్యలు ఉంటాయన్నారు. మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాలను తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు.

# శ్రీ కృష్ణ జన్మాష్టమి వేషధారణలో చిన్నారులు

- ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



చెంగోల్ ప్రభుత్వ పాఠశాలలో

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ః తాండూరు మండలం చెంగోల్, చిట్టి ఘనపూర్ గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిపి జరిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కిష్టప్ప, నర్సిరెడ్డిలు మాట్లాడుతూ... శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు.



అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు అని పేర్కొన్నారు అదేవిధంగాతాండూరు మండలం చిట్టిగణాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంబరాలను జరుపుకున్నారు. విద్యార్థులు శ్రీకృష్ణుని వేషాధారణ, విద్యార్థినిలు గొల్లభామల వేషాధారణలో ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆబాలగోపాలాన్ని తలపించింది శ్రీకృష్ణ తత్వాన్ని అందరు అర్థం చేసుకుని లోకకళ్యాణం కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజుల రాణి వెంకటయ్య గౌడ్ ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, శశివర్ణ, మహిళా ఉపాధ్యాయులు స్వప్న, నవీనజ్యోతి, నర్మద, ఈశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# దివ్యానగర్‌లో ఆల్ఫ్రాజోలం తయారి స్థావరంపై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల దాడులు

- ప్రధాన నింధితుడితో పాటు ఐదుగురు మూఠా సభ్యుల అరెస్టు
- **30** లక్షల విలువ చేసే ఆల్ఫ్రాజోలం, ముడిసరకు, తయారి పరికరాలు స్వాదీనం
- విలేకర్ల సమావేశంలో వెల్లడించిన డైరెక్టర్ కమలాసన్ రెడ్డి
- ఆల్ఫ్రాజోలం కేంద్రం గుట్టు రట్టు చేసిన ఎస్టిఎఫ్ అధికారులను అభినందించిన డైరెక్టర్ కమలాసన్ రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డైరెక్టర్ కమలాసన్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 24) : ఆల్ఫ్రాజోలం స్థావరం పై ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు చేసి దాదాపు 30 లక్షల విలువైన ఆల్ఫ్రాజోలంతో పాటు ముడిసరుకు, తయారు పరికాలను స్వాధీనం చేసుకొని ప్రధాన నిందితుడితో పాటు ఐదుగురి మూఠా సభ్యులను అరెస్టు చేసిన సంఘటన ఘట్‌కేసర్ ఎక్సైజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని కాచవాని సింగారం దివ్యా నగర్‌లో శనివారం వెలుగు చూసింది. ఈ మేరకు సంఘటన స్థలంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రొహిబిష్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బీఎస్సీ చదివిన వ్యక్తి వివిధ ఫార్మా కంపనీలలో కెమిస్ట్రీగా విధులు నిర్వహించిన అనుభవంతో ఎలాగైన మత్తు పదార్థాలు తయారు చేసి ఆ సామ్రాజ్యానికి డాన్ ఎదగాలని కలలు కన్న ఓ ముఠాను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ అడిషనల్ ఎస్పీ భాస్కర్ నేతృత్వంలో ఎస్‌టిఎఫ్ సిబ్బంది పక్కా సమాచారంతో ఆల్ఫ్రాజోలం స్థావరం పై దాడి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన నిందితుడు సూర్యపెట జిల్లా కేంద్రానికి(హైదరాబాద్, నాచారం రాఘవేంద్ర నగర్) చెందిన మేన శ్రీనివాస్, గాజుల రామారం ప్రాంతానికి చెందిన కాకర చంద్రశేఖర్, నాగోల్‌కు చెందిన పోలిశెట్టి రాంబాబు, వనస్థలిపురంకు చెందిన తాటి లక్ష్మణ్, కూకట్‌పల్లి నర్మదా కెమికల్స్ షాపు యజమాని రాజేశ్వర రావులను అదుపులోకి తీసుకొని, తయారి కేంద్రంలోని 3కిలోల ఆల్ఫ్రాజోలం, తయారికి వినియోగించిన పరికరాలు, ముడిసరుకును స్వాదీనం చేసుకున్నట్లు డైరెక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. మూడు కిలోల ఆల్ఫ్రాజోలం దాదాపు 30 లక్షల విలువ ఉంటుందని, దీనిని కల్లు తయారిలో వినియోగిస్తారని అన్నారు. వీరికి సహకరించిన వారిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇలాంటి మత్తు పదార్థలు తయారిగాని, విక్రయం గాని చేపడితే తమకు సమాచారం ఇవ్వాలని, అక్రమార్కులు నగర శివారు ప్రాంతాలలోని గేటెడ్ కమ్యూనిటి కాలనీలే అడ్డాలుగా చేసుకుంటున్నారని, ఇండ్లను అద్దెకు ఇచ్చే క్రమంలో వారి గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. ఈ ఆల్ఫ్రాజోలం కేంద్రాన్ని గుట్టు రట్టు చేసిన ఎస్టిఎఫ్ ఇన్స్‌ఫెక్టర్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్‌ఫెక్టర్ శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ శివదాస్, మహమ్మద్ రైజ్వాన్, కానిస్టేబుల్లు వేణు కుమార్, శివ కుమార్, భరత్ చంద్ర, దినేష్, అనిల్ కుమార్, లోకేష్, చిల్ల బాలరాజులను డైరెక్టర్ కమలాసన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక అదృశ్యం....

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ఃమైనర్ బాలిక అదృశ్యమైన ఘటన కుల్కచర్ల మండల పరిధిలో చోటుచేసుకుంది. ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన మైనర్ బాలిక(17) ఈ నెల 21వ తేదీ ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో సూమారు 11గంటల ప్రాంతంలో ఇంటి నుండి వెళ్ళి తిరిగిరాలేదు. అనంతరం ఆమే గురించి తెలిసినవారందరి దగ్గర వెతికినా ఆచూకీ లబించకపోవడంతో శనివారం పోలీసులకు పిర్యాదు చేశారు. అమ్మాయి కనిపించకుండ పోవడానికి కారణంగా ముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడిపై అనుమానం ఉన్నట్లుగా పిర్యాదులో పెర్కొన్నారు. బాలిక తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జైపాల్ రెడ్డి తెలిపారు.

# ఘనంగా శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలు



శ్రీ నేతాజీ విద్యాభవన్‌లో శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణల్లో చిన్నారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24): శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ నేతాజీ విద్యాభవన్ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొని అలరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అభిలాష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ శ్రీకృష్ణా జన్మాష్టమి వేడుకల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బొంపల్లి పాఠశాలలో విద్యార్థులచే గోపికలు, కృష్ణుడి వేశాధారణ లో నృత్య ప్రదర్శన



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకొని దోమ మండల పరిధిలో ని బొంపల్లి పాఠశాలలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులచే గోపికలు, కృష్ణుడి వేశాధారణ లో నృత్య ప్రదర్శన, పాటలు పడడం వంటివి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ షఫీ, ఉపాధ్యాయులు స్వప్న,జరీనా బేగం వెంకటయ్య,విజయ్ సాయి, అనంత్తయ్య, నరేందర్, రుక్మిణి, సీఆర్ పీ వెంకటేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు

- ఐదు మంది అరెస్ట్



పట్టుబడ్డ పేకాటారాయుళ్లు

యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ః మండలం పరిధిలోని అచ్చుతాపూర్ గ్రామంలో ఐదుగురు వ్యక్తులను పేకాట ఆడుతున్న పోలీసులు పేకాట స్థావరాలపై దాడులు చేశారు. ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రు 8200 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పేకాట ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శంకర్ పోలీసులు హెచ్చరించారు.

# రాజకీయ కక్ష్యసాధింపుతోనే నాపై కేసులు

- జనగామ ఎమ్మెల్యే, ఏయూ చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఆగస్టు, 24): రాజకీయ కక్ష్యసాధింపుతోనే తనపై కేసు పెట్టారని జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన పట్ల కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని, ఎంత ఒత్తిడి పెట్టినా, అక్రమ కేసులు పెట్టినా చట్ట ప్రకారమే నడుచుకుంటానని, అనురాగ్ యూనివర్సిటీలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టలేదని, నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు.

# ఐరా రెస్టారెంట్ ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

- మొయినాబాద్ మండల్ అభివృద్ధి చెందుతున్న ప్రాంతం
- హైడ్రాతో ఈ ప్రాంత ప్రజలు భయపడొద్దు
- 11 1జీవోలో నిర్మాణాలను హైడ్రా కూల్ చదువు
- చెరువు భూముల్లో ప్రభుత్వ భూములు అక్రమ కబ్జా చేసిన వారిపైనే హైడ్రాక్ కొరడా జుపిస్తుంది
- ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







మొయినాబాద్ మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పాటు చేసిన రెస్టారెంట్ విషయంలో నాణ్యత ప్రమాణాలతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించినప్పుడే రెస్టారెంట్లో వినియోగదారులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచినప్పుడే వినియోగదారులు రెస్టారెంట్ కు ప్రాధాన్యతనిస్తారని తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినీ ఆటోగ్రాఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు మండల పరిధిలోని హిమాయత్ నగర్ సమీపంలో స్థానికులు తెర రాజగోపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సామ్రాట్ సంపత్తులు నూతనంగా ఏర్పాటు చేసిన ఐరా రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి శనివారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి రెస్టారెంట్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫుడ్ సెక్యూరిటీ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని రుచికరమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించినప్పుడే ప్రజల్లో రెస్టారెంట్ పట్ల మంచి అభిప్రాయం ఏర్పడుతుందని తద్వారా హోటల్ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందని ఆయన నిర్వాహకులకు సూచించారు ఇలాంటి నాణ్యత ప్రమాణాలతో కూడిన హోటళ్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల జీవనశైలిలో మార్పు వస్తుందని అన్నారు ఇటీవల నగరాల్లో అనేక హోటల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ఫుడ్ సెక్యూరిటీ అధికారులు హోటలను మూసి వేస్తున్నట్లు మంత్రి నిర్వాహకులకు గుర్తు చేశారు మొయినాబాద్ మండల్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఐటీ పరిశ్రమలు అతి చేరువలో ఉండడంతో అంతేకాకుండా తెలంగాణ తిరుపతిగా పిలవబడే చిలుకూరు బాలాజీ దేవాలయం భక్తులు ఇక్కడికి విరివిగా రావడంతో ఈ ప్రాంత అభివృద్ధి అని రంగాల్లో ముందుకెళుతుందని ఆయన అన్నారు హోటల్ మేనేజ్మెంట్ చేసిన యువతకు ఇలాంటి రెస్టారెంట్లో అవకాశాలు కల్పించడం కూడా ఒక రకమైన అభివృద్ధి అన్నారు గత వారంలో గండిపేట్ శిఖం బఫర్ జోన్ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై హైడ్రాక్ కూడా కొరడా రులిపించి అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేయడంతో మొయినాబాద్ మండల ప్రాంత ప్రజలు ట్రిబుల్ వన్ జీరో లో నిర్మించిన నిర్మాణాల పైన కూడా హైడ్రా చర్యలు తీసుకుంటుందేమోనన్న భయం ఉందన్న విషయాన్ని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెల బీమ్ భరత్ స్థానిక నాయకులు మంత్రి గారిని అడగడంతో అందుకు ఆయన స్పందిస్తూ ప్రభుత్వ భూములు శిఖం బఫర్ జోన్ భూములను అక్రమంగా కబ్జా చేసి నిర్మాణాలు చేసిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుంది తప్ప ట్రిబుల్ వన్ జీవో లో ఉన్న నిర్మాణాలపై ఎట్టి పరిస్థితుల్లో హైడ్రా చర్యలు తీసుకోదని ఈ విషయంలో ఈ ప్రాంత ప్రజలు ధైర్యంగా ఉండాలని ఆయన తెలిపారు 111 జీవో విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక నిర్ణయం తీసుకోబోతున్నారు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం కోరుకుంటుంది తప్ప ఈ ప్రాంత ప్రజలను బాధ పెట్టే విధంగా మా ప్రభుత్వం పని చేయదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇది ప్రజల ప్రభుత్వం అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కాలే యాదయ్య టిపిసిసి సభ్యులు షాబాద్ దర్శన్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అనంత్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మానేయ మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ కేసరి సంజీవరెడ్డి వెంకట్ రెడ్డి రవి యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 24):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రీ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణలో చిన్నారులు శ్రీకృష్ణుని గోపికల వేషధారణలు ధరించి ఉయ్యాలలో ఊగుతూ, ఉట్లు కొడుతూ, నృత్యాలు చేస్తూ అలరించారు. చిన్నపిల్లల ఆటపాటలు వారు చేసిన అల్లరి అందరినీ విశేషంగా ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో ప్రధానాచార్యులు ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా రేపల్లెగా మారిన లార్డ్స్ హై స్కూల్



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 24): బడంగ్పేట్ లార్డ్స్ హై స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు రేపల్లె వాడను తలపించాయి. లార్డ్స్ గ్రూప్స్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పరమాత్మ శ్రీకృష్ణ జననం అల్లరి చేష్టలు బృందావనంలో గోపికలతో ఆటపాటలు మొదలైన ఘట్టాలు విద్యార్థులు ఎంతో వైభవంగా కన్నుల పండుగ ప్రదర్శించారు. అల్లరి కృష్ణుని ఆగడాలు ఆపడానికి నంద యశోదలు పడిన అగచాట్లు వెన్నదొంగను పట్టుకోవడానికి రేపల్లె జనులు చేసిన ఎత్తుగడలతో కొనసాగిన స్కిట్ అందరినీ ఆకట్టుకుంది అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు తిలకించిన లార్డ్స్ స్కూల్ చైర్మన్ సిద్ధాల బీరప్ప వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సంస్కృతిక విలువలు పెంపొందిస్తాయని కొనియాడారు. లార్డ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామిడి సంతోష, ఇన్చార్జి రేఖ, చక్కని ప్రదర్శనలో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొల్పిన విద్యార్థులను ప్రశంసిస్తూ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బడంగుపేట వివిధ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 24): బడంగ్పేట్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలను కార్పొరేషన్ మేయర్ ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 19వ డివిజన్లో సాయి నగర్ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణ పనులను, 31వ డివిజన్లో రాఘవేంద్ర నగర్ కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులు 25వ డివిజన్లో ఆర్ వి ఆర్ మరియు మారుతి నగర్ కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఏ ఈ లు వినీల్ గౌడ్,బిక్కు నాయక్, సాయిరాం,19 డివిజన్ కార్పొరేటర్ రామోజీ అమిత శ్రీశైలం చారి, 25వ డివిజన్ కార్పొరేటర్ ముత్యాల లలిత కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, నవారు మల్లారెడ్డి, నాయకులు కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి రామచంద్రయ్య, తిరుమల కాలనీవాసులు,సుభాన్ యాదవ్,మనోహర్, పురుషోత్తం గౌడ్,మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

యాచారం మేజర్ న్యూస్ ( ఆగస్టు 24): మిషన్ భగీరథ గౌరీదేవి పల్లి, కల్వకుర్తి దగ్గర వాటర్ పైప్ లైన్ లీకేజ్ ద్వారా , మరమ్మతులు చేపట్టడం జరుగుతుంది. ముచ్చర్లకు మిషన్ భగీరథ నీటి సరఫరా కాకపోవడంతో ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్మెట్, శంషాబాద్, మహేశ్వరం, కందుకు ర్ మండలాలలో ఆగస్టు 25 వరకు మంచినీటి సరఫరా అంతరాయం కలుగుతుందని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. మీ మీ మండలాల్లో గ్రామాలలో నీటి సరఫరాను సద్వినియం చేసుకోవాలని కోరారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు విజయవంతానికి కృషిచేసినవారందరికి కృతజ్ఞతలు

### – కట్టమైసమ్మ ఆలయకమిటి నాయకులు మొక్తాల వెంకటయ్య ముదిరాజ్



ఆమనగల్లు, మేజర్న్యూస్(ఆగస్టు 24): ఆమనగల్లు సురసముద్రం చెరువుకట్టపై ఈనెల 21 నుండి 23వరకు కట్ట మైసమ్మ దేవత ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపణోత్సవాలు వైభవంగా నిర్వహించేలా కృషిచేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆలయకమిటి నేత, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు మొక్తాల వెంకటయ్య చెప్పారు. గతంలో ఎన్నడులేని విధంగా మూడురోజుల పాటు కన్నులపండువగా నిర్వహించిన అమ్మవారి ఉత్సవాలకు భక్తులు, ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి విజయవంతం చేయడం ఆనందంగా వుందని ఆయన పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కట్టమైసమ్మ ఆలయకమిటి ఆధ్వర్యంలో అమ్మవారి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేలా ప్రజలందరి సహకారంతో కృషిచేస్తామని ఆయన వెల్లడించారు.



## లార్డ్స్ టాలెంట్ హై స్కూల్లో కృష్ణాష్టమి – అంగరంగ వైభవంగా



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఆగస్టు 24):జిల్లేల గూడ్లోని లార్డ్స్ టాలెంట్ హై స్కూల్ లో కృష్ణాష్టమి ఉత్సవాలు చాలా సంబురంబుగా జరిగాయి. ప్రీ ప్రైమరీ చినారులు కృష్ణులుగా ,గోపికలుగా వేషధారణతో వచ్చారు. వారి రాక ఎంతో కనుల పండుగ గా అనిపించింది. ఈ కార్యక్రమంలో లార్డ్స్ సంస్థ చైర్మన్ సిద్ధాలా బీరప్ప మాట్లాడుతూ... పిల్లలు కృష్ణుని మరియు గోపికల వేష్యధరుణలో చాలా అందముగా ఉనారని చెప్పారు. కృష్ణాష్టమి జరుపుకుంటున వెళ్లలో చిన్ని కృష్ణులు స్కూల్ లో ఉన్నట్టు అనిపిస్తుంది అని తెలిపారు. సంస్థ వైస్ చైర్మన్ బేర్లా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి పౌరులు అట్టి విద్యార్థులకి కృష్ణుడంటే ఎంతో ఇష్టం ఎందుకంటే కృష్ణుడు కూడా అల్లరి అల్లరిగా పెరిగాడు అని అన్నారు. ఆ కృష్ణ భగువణుడి దయతో పిల్లలందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాల్లని కరుకుంటనను అని పేర్కొన్నారు. పిల్లలు చేసిన కోలాటం, స్కిట్,ఎంత బాగున్నాయో, ఉట్టి ఆట చాలా అకోటుకుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీలత, ప్రిన్సిపాల్ ఎం. ఎల్. మరియన్,ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల విధానంలో మార్పు రావాలి

● అధికారులతో సీఎం కార్యదర్శి కే.మానికారాజ్ సమీక్ష సమావేశం



అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న సీఎం కార్యదర్శి కే.మానికారాజ్



సమీక్షా సమావేశానికి హాజరైన వివిధ శాఖల అధికారులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 24): ఉద్యోగుల విధానంలో మార్పులు రావాలని సీఎం కార్యదర్శి కే.మానికారాజ్ అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో నియోజకవర్గంలో ప్రజల నుంచి 874 వివిధ అంశాలపై వచ్చిన దరఖాస్తులను శాఖల వారీగా వికారాబాద్, నారాయణపేట జిల్లా కలెక్టర్‌లు ప్రతీక్‌జైన్, సిక్తాపట్నాయక్‌లతో కలిసి సీఎం కార్యదర్శి కే.మానికారాజ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అధికారులు రోజు వారీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా అధికారులు వారంలో కనీసం 3 రోజులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులను ఏ రాజిపటు చేయాలని తెలిపారు. ఆర్అండ్‌బీ, రవాణా, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబరు 30వ తేదిలోపు విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్స్ నిమిత్తం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

**ఈ నెల 27న గ్రీవెన్స్ యాప్‌పై శిక్షణ**

ఈ నెల 27న కొడంగల్ పట్టణంలోని కడా కార్యాలయంలో గ్రీవెన్స్ రిపోర్టులను తెలుసుకునేందుకు గ్రీవెన్స్ యాప్‌లో దరఖాస్తులను ఎలా అప్‌లోడ్ చేయాలనే దానిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా సమస్య స్థితిగతులు, సమస్య పరిష్కారం అయిందా, లేదా తెలుసుకోవచ్చు అన్నారు. సమీక్షా సమావేవంలో వికారాబాద్, నారాయణపేట జిల్లాల ఎస్పీలు కే.నారాయణరెడ్డి, యోగేశ్ గౌతం, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్‌లు ఉమాహారతి, గరిమ నరుల, కడా ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం భారతీయులు కృషి

● విదేశీ పర్యటనలో ఉన్న దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన భారతీయ విద్యార్థు అక్షయ్ కుమార్



విదేశీ పర్యటనలో ఉన్నదేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసిన మూడవత్ అక్షయ్ కుమార్

కుల్కచర్ల మేజర్ న్యూస్ (ఆగష్టు 24)ః ప్రపంచ శాంతి కోసం భారతీయులు విశేషంగా కృషి చేస్తారని విదేశాల్లో ఎంబిబిఎస్ చదువుతున్న విద్యార్థి మూడవత్ అక్షయ్ కుమార్ తెలిపారు. విదేశీ పర్యటనకు వెల్లిన భారత ప్రధాని నరేంద్ర మోడీని జర్మనీలోని కాట్‌బస్‌లోఉన్న(కే ఎంయు) విశ్వవిద్యాలయంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీనిభారతీయ విద్యార్థు మూడవత్ అక్షయ్ కుమార్ కలసి ుచ్చటి ంచారు. భారతీయులు ప్రపంచ దేశాల్లో శాంతిస్థాపన కోసం కృషి చే స్తార నియ ూరోపియ ున్ విశ్వవిద్యాలయం వయాడ్రినా ఫ్రాంక్‌ఫర్ట్ పోలిష్ సరిహద్దుకు సమీపంలో ఉన్న జర్మన్ విశ్వవిద్యాలయం ఎంబీబీఎస్ విద్యను అభ్యసిస్తున్న అక్షయ్ కుమార్. దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. జర్మనీలోని కాట్‌బస్‌లో ఉన్న విశ్వవిద్యాలయంచదువువిద్యార్థులు దేశ ప్రధాని నరేంద్ర మోడీని కలిసినఅక్షయ్ కుమార్ ను అభినందించారు.

# ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కృష్ణుని, గోపిక వేషాధారణలో చిన్నారులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ఃకుల్కచర్ల మండల ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణా జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో పాల్గొని ఆటా పాటాలతో నృత్యాలు చేస్తూ ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



# తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

● జిల్లా ధర్మజాగరణ కమిటీ అధ్యక్షులు కిషన్ మహారాజ్ స్వామి



దోమ, మేజర్‌న్యూస్ (ఆగస్టు 24)ః బంజారాలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ తీజ్ పండుగ అని , ఈ తీజ్ ఉత్సవాలను ఘనంగా జరుపుకో వాలని జిల్లా ధర్మజాగరణ కమిటీ అధ్యక్షులు కిషన్ మహారాజ్ అన్నారు. తీజ్ ఉత్సవాల నేపథ్యంలో సేవాలాల్ సేన కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... బంజారాలకు అత్యంత ప్రీతిపాత్రమైన పండుగ తీజ్ పండుగ అని, అలాంటి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని అన్నారు. తీజ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉపవాస దీక్షలు చేపట్టేవారు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన గౌరవ జిల్లా అధ్యక్షులు జటావత్ రవి నాయక్, ఉపాధ్యక్షులు రాజు నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ నాయక్, జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు హరి, దోమ మండల అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పై కేసు నామోదు

● వెంకటాపూర్ నాడెం చెరువు బఫర్ జోన్ నిర్మాణల పై ఇరిగేసన్ అధికారుల పిర్యాదుతో అనురాగ్ విద్యా సంస్థల చైర్మన్



పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైల్ ఫోటో.

,ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఆగస్టు 24) : ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ నాడెం చెరువు బఫర్ జోన్‌లో అనురాగ్ విద్యా సంస్థలు, గాయత్రీ ఎడ్యుకేషన్ ట్రస్టు నిర్మాణాలు చేపడుతున్నారని మండల ఇరిగేషన్ అధికారుల పిర్యాదు మేరకు అనురాగ్ విద్యా సంస్థల చైర్మన్, జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోచారం ఐటి కారిడార్ పోలీసులు శనివారం కేసు నామోదు చేశారు. వెంకటాపూర్ గ్రామ పరిధి నాడెం చెరువు సర్వే నంబర్ 813/పి బఫర్ జోన్‌లో అనురాగ్ విద్యా సంస్థలు, గాయత్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నీలిమ మెడికల్ కళాశాల భవనాలు చేపడుతున్నారని శుక్రవారం ఇరిగేషన్ అధికారులు పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్‌లో చేసిన పిర్యాదు మేరకు కేసు నామోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డైరెక్టర్‌లకు ఘన సన్మానం



నూతన కమిటిని సన్మానిస్తున్న నాయకులు

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (ఆగస్టు 24)ః తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డైరెక్టర్లు జర్మప్ప ను తాండూరు మండలం చంద్రవంచ పల్లె గూడే హనుమాన్ దేవాలయంలో ప్రభాకర్ రెడ్డి విజయ్ కుమార్ లు శనివారం ఘనంగా సన్మానించారు. అదేవిధంగా హనుమాన్ దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలేశ్వర్ గౌడ్ శ్రీధర్ గౌడ్, జనార్ధన్, పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూర్ మార్కెట్ కమిటీ తరపునుండి రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

# నూతన ఓటరు నమోదు కోసం బిఎల్‌ఓలతో మున్సిపల్ అధికారుల సమావేశం



శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు, 24) : మున్సిపల్ పరిధిలోని బిఎల్‌ఓ లతో కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శామీర్ పేట మండలం తుంకుంట మున్సిపల్ పరిధిలో మున్సిపల్ అధికారులు నూతన ఓటరు నమోదు, ఓటర్ జాబితా సవరణ చేయడానికి సమావేశం లో బూత్ లెవెల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) లకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సర్వేలో ఇంటికి తిరుగుతూ బి ఎల్ వో యాప్లో ఎలా చేయాలో వివరించారు. బి ఎల్ ఓ యాప్ పై పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ , ఆర్ ఐ భాస్కర్, బి ఎల్ ఓలు పాల్గొన్నారు.

# శ్రీ విష్ణు, శివాలయం లో ఘనంగా అన్నదానం



శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు 24):ఉద్దమర్రి శ్రీ విష్ణు, శివాలయం లో ఘనంగా అన్నదానం నిర్వహించారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి పరిధిలోని పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్దెమర్రి గ్రామానికి చెందిన సింగిరెడ్డి మల్లారెడ్డి, వారి కుటుంబ సభ్యులు, అలాగే అల్వాల్ ప్రాంతానికి చెందిన ఇషాన్ సోడా, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.